క్లుప్తంగా

పవిత్రోత్సవాలు ప్రారంభం

వేదాద్రి(జగ్గయ్యపేట): ప్రముఖ పుణ్యక్షేత్రం యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి పవిత్రోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యులు, వేదాంతం శ్రీధరాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి విశ్వక్షేన పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, వాస్తుపూజ, వాస్తు హోమాలు, తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సురేష్‌బాబు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పంటల బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

వేదాద్రి(జగ్గయ్యపేట): ఖరీఫ్ సీజన్‌కు పంటల బీమా ప్రీమియం చెల్లించాలని వ్యవసాయ శాఖ ఏడీఏ భవాని పేర్కొన్నారు. గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తి పంటకు ఎకరాకు రూ.1,900, వరికి ఎకరాకు రూ.850లను ఆగస్టు 15లోగా చెల్లించాలని తెలిపారు. సొంత భూమి కలిగిన వారు సీసీఆర్ఎస్ కార్డు పొందిన రైతులు, పాస్‌పుస్తకం, ఆధార్ జిరాక్స్‌తో సమీపంలోని సచివాలయం, మీసేవా కేంద్రాలలో నమోదు చేసుకోవాలన్నారు. పంటల్లో యాజమాన్య పద్ధతులను వివరించారు. పోచంపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఏవో వరలక్ష్మి, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు పథకాలు కొనసాగించాలి



నందిగామ రూరల్: భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పథకాలను కొనసాగించటంతో పాటు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ పేర్కొన్నారు. ఈనెల 9న దేశవ్యాప్త సమ్మె కరపత్రాలను బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకుడు షేక్ పితాన్‌తో కలిసి మంగళవారం పట్టణంలోని గాంధీ సెంటర్‌లో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ 1214 మెమోను రద్దు చేసి కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక చర్యలను తక్షణమే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రభాకర్, రఫి, యాకోబు, బాబు, తదితరులు పాల్గొన్నారు.

నందిగామ రూరల్: అంతరాష్ట్ర వలస కార్మికుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయటంతో పాటు వారిని రక్షించేలా జాతీయ విధానాన్ని రూపొందించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ పేర్కొన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం చేపడుతున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ ఆయా విభాగాల కార్మికులతో కలిసి మంగళవారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. నాయకులు దసవరపు సైదా, సలికేటి నరేష్, పరిమి రవి, శ్రావణ్ కుమార్, కందెల శ్రీను పాల్గొన్నారు.

టీబీ ముక్త్ భారత్ అభియాన్‌పై అవగాహన ర్యాలీ

నందిగామ రూరల్: టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీడీపీవో లక్ష్మీభార్గవి పేర్కొన్నారు. 100 రోజుల పాటు జరగనున్న టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై మంగళవారం పట్టణంలోని ప్రధాన వీధుల్లో అవగాహన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ, గ్రామాలలోని టీబీ కేసులను గుర్తించటం కార్యక్రమ ముఖ్యఉద్దేశ్యమన్నారు. మద్యం, పొగ తాగే వారిని, గతంలో టీబీ వచ్చి తగ్గిన వారిని, హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికత్స అందించనున్నట్లు తెలిపారు. చికిత్స సమయంలో రోగి పౌష్టికాహార నిమిత్తం వారి ఖాతాలో రూ.ఆరు వేలను జమ చేస్తారని చెప్పారు. టీబీ పర్యవేక్షకులు ప్రియాంక, రాజశేఖర్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, సూపర్‌వైజర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

రూ.14.37 కోట్ల మైనింగ్ నిధులు మంజూరు



చిల్లకల్లు(జగ్గయ్యపేట): జగ్గయ్యపేట పంచాయతీ రాజ్ సబ్ డివిజన్‌కు రూ.14.37 కోట్లు జిల్లా మైనింగ్ నిధులు మంజూరైనట్లు పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ ఇన్‌చార్జ్ డీఈ శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు, వత్సవాయి మండలాలలో అభివృద్ధి పనులు చేపట్టటం జరుగుతుందన్నారు. చిల్లకల్లు, షేర్‌మహ్మద్‌పేటలో రోడ్లు, డ్రెయిన్ల అభివృద్ధికి రూ.4 కోట్లు, పలు గ్రామాల్లో అంగన్‌వాడీ, స్కిల్ డెవలప్‌మెంట్ భవనాల మరమ్మతులకు రూ.1.92 కోట్లు, పోలంపల్లి మునేరు డ్యాం సమీపంలోని లింకు రోడ్డు అభివృద్ధి, వేదాద్రిలో కృష్ణానది ఒడ్డు నుంచి నరసింహ స్వామి ఆలయానికి వెళ్లే రహదారి అభివృద్ధి, తిరుమలగిరి వెంకటేశ్వరస్వామి ఆలయ గిరిప్రదక్షిణకు రిటైనింగ్ వాల్, పెనుగంచిప్రోలు గ్రామంలోని స్త్రీశక్తి భవన్ మరమ్మతులు, ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూర య్యాయని తెలిపారు. త్వరలో ఆన్‌లైన్ ద్వారా టెండర్‌లు పిలిచి పనులు ప్రారంభిస్తామని తెలిపారు.



పెనుగంచిప్రోలులో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ గాంధీ, జెడ్పీటీసీ నాగమణి, తదితరులు



పేటలో బైక్ ర్యాలీలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



పెనుగంచిప్రోలులో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



చందర్లపాడు మండలం తోటరావులపాడులో కేక్ కట్ చేస్తున్న నాయకులు



నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

ప్రజలు మెచ్చిన పాలకుడు వైఎస్సార్

● వాడ వాడలా ఘనంగా వైఎస్సార్ జయంతి ● వైఎస్సార్ చిత్రపటాలకు, విగ్రహాలకు నివాళులు ● వైఎస్ పాలనను గుర్తుకు తెచ్చుకున్న నేతలు

కంచికచర్ల: అన్ని వర్గాలను, ప్రాంతాలను సంక్షేమం, అభివృద్ధి కార్యక్రామలతో ఆదుకున్న ఘనత దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. నందిగామ, కంచికచర్ల నియోజకవర్గాల్లో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలు వాడ వాడలా ఘనంగా నిర్వహించారు. నందిగామ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు పలు కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొన్నారు. స్థానిక నెహ్రూబొమ్మసెంటర్, అంబేడ్కర్ నగర్, పెద్దబజార్‌లలో పార్టీ నాయకులు, కార్యకర్తలు జరుపుకున్నారు. ముందుగా కేక్ కట్ చేసి, మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ జగన్‌మోహనరావు మాట్లాడుతూ మహానేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నదాతల మమకారానికి చిహ్నంగా పులిచింతల ప్రాజెక్టు నిర్మించి భూములను సస్యశ్యామలం చేశారన్నారు. నాయకులు పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చారు. పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు వేమా సురేష్‌బాబు, బండి మల్లిఖార్జునరావు, జెడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి, రాష్ట్ర ముస్లిం మైనార్టీ నాయకురాలు షేక్ షహనాజ్‌బేగం, ఎంపీటీసీ సభ్యులు మాడుగుల మధుబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ కాలవ పెదబాబు, కాలవ వాసుదేవరావు, చింతా రవీంద్రనాథ్, బీసీసెల్ జిల్లా అధ్యక్ష్యుడు మార్త శ్రీనివాసరావు, నందిగామ ఏఎంసీ మాజీ చైర్మన్ షేక్ మస్తాన్ ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మాడుగుల శంకర్, నంబూరు పెదబాబు, అమర్లపూడి యోహాన్, శేషం వాసుబాబు, దేవరకొండ గురవయ్య, శంకరరావు, యాదాల క్రీస్తురాజు, మాడుగుల సామ్యేలు, గొర్రెపాటి సతీష్, దేవిరెడ్డి శ్రీనివాసరావు, గ్రంధి ఆధిత్య, ఉప్పు వెంకటస్వామి, దాసరి రాజా, యర్రంశెట్టి బాలయ్య,, బడేటి మల్లి, వేమా శివకోటి, మంగినేని బుడ్డియ్య, గుగులోతు శివనాయక్, ఎం.పాండు, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో..

నందిగామ మండలంలోని పరిటాలలో నాయకులు చింతా రవీంద్రనాథ్, మార్త శ్రీనివాసరావు, గండేపల్లిలో సర్పంచి రవికుమార్, మాజీ సొసైటీ అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పిల్లి భాగ్యలక్ష్మి, ఉపసర్పంచి బెల్లంకొండ సుబ్బారావు, చెవిటికల్లులో సర్పంచి బుడ్డి విజయలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు మంగిశెట్టి పుల్లారావు, గొట్టుముక్కలలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు గుదే అక్కారావు, కీసరలో జెడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి, ఎంపీటీసీ సభ్యులు పాపట్ల సీత, వేల్పుల రమేష్ పాపట్ల స్వామి, ఎస్.అమరవరంలో కోదాటి సీతారాం, రామకృష్ణ కొత్తపేటలో సర్పంచి ప్రత్తిపాటి సునీత, ఉపసర్పంచి ముప్పాళ్ల సత్యనారాయణ, మాజీ సర్పంచులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, ప్రత్తిపాటి నరసింహారావు, గనిఆత్కూరులో పాటిబండ్ల హరిజగన్నాథరావు మోగులూరులో బండి మల్లికార్జురరావు, ఆవుల సామ్రాజ్యం తదితరులు వైఎస్ జయంతి వేడుకలు జరుపుకున్నారు.



కంచికచర్లలో వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహన్‌రావు, నాయకులు



చిల్లకల్లులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న తన్నీరు నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు, తదితరులు

ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడు వైఎస్సార్ – తన్నీరు నాగేశ్వరరావు

జగ్గయ్యపేట అర్బన్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి భౌతికంగా లేకపోయినప్పటికి నేటికీ ప్రజల హృదయాలలో చిరస్మరణీయంగా నిలిచి ఉన్నారని, ఆయన ఆశయాల సాధనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని వైఎస్సార్ సీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. వైఎస్ జయంతి వేడుకలు పట్టణంలో మంగళవారం పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు పార్టీ కార్యాలయం నుంచి బైకులతో ర్యాలీగా బయలుదేరి ముందుగా స్థానిక విలియంపేటలోని వైఎస్సార్ విగ్రహానికి స్థానిక నేతలతో కలిసి తన్నీరు నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక బలుసుపాడు సెంటర్‌లో, క్రిస్టియన్‌పేటలో, కోదాడ రోడ్‌లో, బస్టాండ్ సెంటర్‌లో, బైపాస్ రోడ్ వైఎస్ సర్కిల్‌లో, ధనంబోడు కాలనీలో, తొర్రగుంటపాలెం, కాకానినగర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు తన్నీరు నాగేశ్వరరావు, పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి అలుపెరుగని పోరాటం చేసిన ఆయన ఆశయాల సాధనలో ముందుకు సాగుతున్న ఆయన వారసుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మనందరి ఆశీస్సులు అందజేసి అండగా నిలుద్దామన్నారు. అప్పుడే ఆయనకు మనమిచ్చే నిజమైన ఘననివాళి అన్నారు. పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, పట్టణ నాయకులు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజల కష్టాలు తెలిసిన నేత

నందిగామ రూరల్: మండలంలోని పెద్దవరం, కేతవీరునిపాడు గ్రామాలలో వైఎస్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలకు వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి మంగునూరు కొండారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి నెలకుదిటి శివనాగేశ్వరరావు, కార్యకర్తలు, నాయకులు ఘన నివాళులర్పించారు. లింగాలపాడు గ్రామంలో బొల్లి నేని శ్రీనివాసరావు, పల్లగిరిలో చిలుకూరి బుచ్చిరెడ్డి, చాగంటి రవికిరణ్‌రెడ్డి, రాఘవాపురంలో సర్పంచ్ సురేష్, స్టాలిన్, పార్టీ మండల కన్వీనర్ మంచాల చంద్రశేఖర్, ఐతవరంలో సర్పంచ్ నాయుడు ఉదయలక్ష్మి, అంబారుపేటలో గోరంట్ల మోహనరావు, బెన్ని, కంచలలో ఎంపీటీసీ సభ్యుడు రామిరెడ్డి సీతయ్య, వెంకట్రావ్, చలమాల శ్రీనుల ఆధ్వర్యంలో వైఎస్ జయంతి నిర్వహించి కేక్ కట్‌చేశారు.

చందర్లపాడు(నందిగామ రూరల్): చందర్లపాడు పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. వైఎస్ విగ్రహానికి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు ముక్కపాటి నరసింహారావు, నాయకులు వెలగపూడి వెంకటేశ్వరరావు, కందుల నాగేశ్వరరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు. కొడవటికల్లులో కందుల నాగేశ్వరరావు, చావల రవిబాబు, శ్రీనివాసరావు, రాచబంటి కోటేశ్వరరావు, రామన్నపేటలో చెన్నవరపు సుబ్బయ్య, కర్ల తిరుపతి రావు, కర్ల రాము, తోటరావులపాడులో ములకలపల్లి కృష్ణమోహన్, వేల్పుల రమేష్, సత్యనారాయణరెడ్డి, పొక్కునూరులో మహేంద్ర, వెంకటరత్నం, వేల్పుల స్వామిల ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు.

లీగల్ సెల్ ఆధ్వర్యంలో..

స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయ ఆవరణలో వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. కేక్ కట్ చేశారు. లీగల్ సెల్ నియోజకవర్గ కన్వీనర్ షేక్ సైదా, నాయకులు ఈశ్వరప్రగడ రంగారావు, పింగళి లక్ష్మీనరసింహారావు, కన్నెకంటి జీవరత్నం, యరగొర్ల రామారావు, కోట దేవదాసు, ఆనందం విజయ్ భాస్కర్, పెసరమల్లి సురేష్, చెరుకుమల్లి రామారావు, కొమ్మినేని మాలేశ్వరరావు, మంగళపూడి ముక్తేశ్వరరావు, పలువురు న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు: మండలంలో వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించటంతో పాటు కేక్‌లు కట్ చేసిస్వీట్లు పంపిణీ చేశారు. మండల కేంద్రం పెనుగంచిప్రోలులో గ్రామ పార్టీ అధ్యక్షుడు గుడిమెట్ల శంకర్ ఆధ్వర్యంలో ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి తదితరులు వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. వైఎస్సార్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, జిల్లా, మండల నాయకులు చేని రాంబాబు, మెండెం రామారావు, జి.వెంకటరత్నం, మల్లెబోయిన సైదులు, యర్రంశెట్టి నాగబాబు, దారా గౌతమ్, జక్కులూరి దేవదాసు, బొజ్జాసాయి పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ముచ్చింతాలలో నాయకులు మల్లెంపాటి సతీష్, గోనెల శివ, మహిళలు పాల్గొన్నారు.



షేర్‌మహ్మద్‌పేటలో నివాళులర్పిస్తున్న నాయకులు



జయంతి గ్రామంలో కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు, అభిమానులు

చిల్లకల్లు(జగ్గయ్యపేట): చిల్లకల్లు గ్రామంలోని ఎస్సీ కాలనీలో మాజీ సీఎం వైఎస్ఆర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. మండల కన్వీనర్ బూడిద నరసింహారావు, రాష్ట్ర యువజన కార్యదర్శి శివరాత్రి పృధ్వీ, గ్రామ కన్వీనర్ దొంగల సింహాద్రి, రాంబాబు, చల్లా వైకుంఠరావు, జవ్వాజి నరసింహారావు, గొర్రెపాటి బుల్లయ్య, మాతంగా నాగబాబు, ఇబ్రాయిల్ పాల్గొన్నారు. గంద్రాయి గ్రామంలో పార్టీ అధ్యక్షుడు కనపర్తి నరసింహారావు, శేషగిరిరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. గౌరవరంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆదూరి కిశోర్, అనుమంచిపల్లి, షేర్‌మహ్మద్‌పేట, పోచంపల్లి, మల్కాపురం, జయంతి, బూదవాడ గ్రామాల్లో గ్రామ పార్టీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. నాయకులు సత్యనారాయణ, బండి రాజు, రమేష్‌బాబు, శ్రీనివాసరావు, మందడపు జగదీష్, వేముల మల్లేశ్వరరావు, కందుల నర్సిరెడ్డి, నాగరాజు పాల్గొన్నారు. అనుమంచిపల్లిలో సర్పంచ్ త్రివేణి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

అనిగండ్లపాడు(పెనుగంచిప్రోలు): మండలంలోని అనిగండ్లపాడు గ్రామంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి పెంటయ్య, మాజీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, సొసైటీ మాజీ అధ్యక్షుడు పిడికిటి కోటేశ్వరరావు, నాయకులు గింజుపల్లి శ్రీనివాసరావు, గంగూరి ప్రసాద్, చెరుకుమల్లి శ్రీనివాసరావు, కోట పరిశుద్ధ, తదితరులు పాల్గొన్నారు.

వీరులపాడు: మండలంలోని జుజ్జూరు గ్రామంలో మంగళవారం రాత్రి వైఎస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యాలయం వద్ద విగ్రహానికి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మాజీ శాసన సభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, నాయకులు షేక్ షహనాజ్ బేగం, రమావత్ కోటి, పూలా పుల్లయ్య, షేక్ జయాలుద్దిన్, షేక్ ఫయాజ్, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని జగన్‌మోహనరావు ప్రారంభించారు. పొన్నవరం గ్రామంలో సర్పంచ్ షోడగిరి రాజశ్రీ, జగన్నాధపురంలో సర్పంచ్ బండి విజయ్ పాల్ రెడ్డి, అల్లూరులో ఏఎంసీ మాజీ చైర్మన్ కోటేరు సూర్యనారాయణ రెడ్డి, పెద్దాపురంలో సర్పంచ్ నిప్పులపల్లి శాంతమ్మ, జయంతిలో సర్పంచ్ మారపాక మహాలక్ష్మీ, గూడెంమాధవరంలో సర్పంచ్ బండి సునీత, కొణతాలపల్లిలో సర్పంచ్ నంద్రు సౌజన్య, వెల్లంకిలో ఎంపీటీసీ సభ్యురాలు వేమిరెడ్డి కోటేశ్వరీ, బోడవాడలో సర్పంచ్ శీలం సంధ్య, చట్టన్నవరంలో సర్పంచ్ చలమాల దుర్గయ్య, చౌటపల్లిలో ఉప సర్పంచ్ కోటా సంగయ్య, పల్లెంపల్లిలో గ్రామ నాయకులు నువ్వుల విశ్వనాథం ఆధ్వర్యంలో జయంతిని ఘనంగానిర్వహించి నివాళుల ర్పించారు.

జయంతి గ్రామంలో..

జయంతి గ్రామంలో పాఠశాల విద్యార్థులు, ఇంజినీరింగ్ విద్యార్థులు, రైతులు వైఎస్ జయంతి నిర్వహించారు. పిల్లలే కేక్ కట్‌చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. సర్పంచి మారపాక మహాలక్ష్మి, ఎంపీటీసీ సత్యనారాయణరెడ్డి, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

వత్సవాయి మండలంలో..



వత్సవాయిలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

వత్సవాయి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలు మంగళవారం మండలంలో ఘనంగా జరిగాయి. గ్రామాల్లోని వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు గుత్తా శంకరరావు, ఎంపీపీ కొలుసు రమాదేవి, జెడ్పీటీసీ యేశపోగు దేవమణిశ్రీనివాస్, గ్రామపార్టీ అధ్యక్షుడు మిట్టకోలు నరేష్, భీమవరంలో చింతకుంట్ల వెంకటరెడ్డి, గుండం రంగారెడ్డి, మక్కపేటలో కనగాల రమేష్, దబ్బాకుపల్లిలో సర్పంచ్ కొట్టె నగేష్, కంభంపాడులో వేమిరెడ్డి వెంకటనారాయణరెడ్డి, గోపినేనిపాలెంలో కామినేని రాంబాబు, వేమవరంలో నరమనేని వెంకటేష్, వేములనర్వలో చిరుమామిళ్ల శ్రీను తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించారు. చిన్నారులకు మిఠాయిలను పంచిపెట్టారు. వైస్ ఎంపీపీ కొలికపోగు వెంకటేశ్వర్లు, ధారావతు రూప్లానాయక్, కొలుసు రాంబాబు, రాయల పుల్లయ్య, మైనార్టీ సెల్ నాయకులు బాజీ, కె.శ్రీధర్, వడ్లమూడి రాజేష్, మామిళ్లపల్లి మురళీకృష్ణ, వీరమాచినేని సతీష్, కనగాల హరీష్, కె.కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన అందించిన వైఎస్సార్

నందిగామ టౌన్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయంలోని మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యాలయం నుంచి గాంధీ సెంటరు వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్రగా వెళ్లి దివంగత నేత విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు.

మహానేత ఆశయ సాధనకు కృషి..

మహానేత ఆశయ సాధనతో పాటు ఆయన అడుగు జాడల్లోనే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగించారని జగన్‌మోహనరావు చెప్పారు. పట్టణంలో ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. పార్టీ పట్టణ, మండల కన్వీనర్‌లు మహ్మద్ మస్తాన్, మంచాల చంద్రశేఖర్, ఆవుల రమేష్ బాబు, కందుల నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు ఓర్సు లక్ష్మి, పాకాలపాటి కిరణ్, నాయకులు షహనాజ్ బేగం, వెలగపూడి వెంకటేశ్వరరావు, కన్నెకంటి జీవరత్నం, ఈశ్వరప్రగడ రంగారావు, కోటేరు ముత్తారెడ్డి, మద్దుకూరి సాయిబాబు, నెలకుదిటి శివనాగేశ్వరరావు, రామిరెడ్డి సీతయ్య, దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, పాములపాటి రమేష్, ఓర్సు జ్వాలా, పలువురు నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



నందిగామ గాంధీ సెంటరులో అన్నదానం ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

ముక్కపాటి నగర్‌లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆరవ వార్డులోని జగనన్న వాక్‌వే వద్ద దివంగత ముఖ్యమంత్రి విగ్రహానికి జగన్‌మోహనరావు నివాళులర్పించారు. నాయకులు మహ్మద్ మస్తాన్, షేక్ యాకుబ్ అలీ, ఓర్సు కొండ, విజయలక్ష్మి, షేక్ ఫాతిమా, షేక్ మున్నా, పోతురాజు, చిలుకూరి బుచ్చిరెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకంపై గ్రౌండింగ్ మేళా

నందిగామ రూరల్: రైతులు పండ్ల తోటల సాగు చేపట్టేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఉపాది హామీ పథకం ఏపీవో శరత్‌బాబు పేర్కొన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రైతుల పంట పొలాల్లో చేపడుతున్న పండ్ల తోటల పెంపకం ప్రాజెక్టు గ్రౌండింగ్ మేళా కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్దవరం, కొత్తబెల్లంకొండవారిపా లెం గ్రామాల్లోని పంట పొలాల్లో మంగళవారం నిమ్మ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025- 26 ఆర్థిక సంవత్సరంలో ఉపా ది హామీ పథకం ద్వారా మండలంలో మొత్తం 180 ఎకరాలలో పండ్ల తోటల సాగుకు అంచనాలు సిద్ధం చేయగా ఇప్పటి వరకు 35 ఎకరాలలో మొక్కలు నాటినట్లు చెప్పారు. రానున్న రెండు వారాలలో నూరు శా తం పూర్తి చేసి రైతులకు అందించాల్సిన ప్రోత్సాహకాలను దశల వారీగా అందిస్తామని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ మీసాల పుల్లయ్య, గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ధర్మవరప్పాడుతండ(జగ్గయ్యపేట): గ్రామంలోని ఉపాధి హామీ పథకంలో భాగంగా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో పండ్ల తోటల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ప్రారంభించారు. ఏపీవో రామకృష్ణ, కార్యదర్శి మంగమ్మ, సర్పంచ్ మణి, నాయకులు నరసింహారావు, జ్వాలా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పండ్ల మొక్క నాటుతున్న ఎమ్మెల్యే

పెనుగంచిప్రోలు: పండ్ల తోటల పెంపకంతో రైతులు అధిక ఆదాయం పొందవచ్చని సర్పంచ్ వేల్పుల పద్మకుమారి అన్నారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా మంగళవారం మండలంలో రైతుల పొలాల్లో పలు రకాల పండ్ల మొక్కలు నాటారు. ఏపీఓ జనార్ధనరావు మాట్లాడుతూ మండలంలో 25 ఎకరాలాల్లో ప్రస్తుతం పలు రకాల పండ్ల మొక్కలు నాటించామన్నారు. రైతులు, ఉపాధిహామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

నేడు చెత్త సేకరణకు విరామం

జగ్గయ్యపేట అర్బన్: దేశ వ్యాప్తంగా కార్మికులంతా సమ్మె చేస్తున్న కారణంగా బుధవారం జగ్గయ్యపేట మున్సిపల్ పారిశుధ్య కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నందున పట్టణంలో పారిశుద్ధ్య పనులకు, డోర్‌టూ డోర్ గార్బేజ్ కలెక్షన్‌కు అంతరాయం ఏర్పడనుందని మున్సిపల్ కమిషనర్ డీటీవీ కృష్ణారావు మంగళవారం తెలిపారు. పట్టణ ప్రజలంతా చెత్త, వ్యర్థాలను రోడ్లపై పడ వేయకుండా పురపాలక సంఘానికి సహకరించాలని కోరారు. ఈనెల 10వ తేదీ నుంచి పారిశుద్ధ్య పనులు తిరిగి యథావిధిగా కొనసాగుతాయన్నారు.

దుకాణాల్లో పోలీసుల తనిఖీ



వత్సవాయి: స్థానిక పాఠశాలల సమీపంలోని కిరాణాషాపులు, బడ్డీకొట్లను ఎస్ఐ పి.ఉమామహేశ్వరరావు సిబ్బందితో కలిసి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. గుట్కా అమ్మకాలు చేస్తున్న తొమ్మిది మందిని అదుపులోనికి తీసుకున్నారు. వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇకపై పాఠశాలల ఏరియా సమీపంలో గుట్కాలు అమ్మితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

పెనుగంచిప్రోలు: మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఎంఏస్‌కే అర్జున్ అన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పాఠశాలలు, కళాశాల పరిసరాల్లో పాన్‌షాప్‌లు, బడ్డీ కొట్లలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈతనిఖీలు నిరంతరం జరుగుతాయన్నారు. యువతను పాడు చేసే మత్తు పదార్థాలు, పొగాకు ఉత్పత్తుల నిల్వలు ఉన్నా, అక్రమంగా వాటిని విక్రయించినా ఏమాత్రం ఉపేక్షించటం జరగదన్నారు. ఏఎస్ఐ ఎస్.నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

కంచికచర్ల: స్థానిక ఆల్ఫాహోటల్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వెళ్లే రోడ్డులోని ఓ దుకాణంలో మంగళవారం ఎస్ఐ బీ రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారి వద్ద ఉన్న నాలుగు పెట్టెల విదేశీ సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు

చిల్లకల్లు(జగ్గయ్యపేట): యువత చెడు వ్యవనాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ తోట సూర్య శ్రీనివాస్ పేర్కొన్నారు. గ్రామంలో ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మత్తు పదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల రవాణా, వినియోగం చట్ట విరుద్ధమన్నారు. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక బృందాన్ని కూడా ఏర్పాటు చేసిందని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. చిన్నారులు, మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తిస్తే తీసకునే చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అబ్రహం, సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారికి వెండి గిన్నెలు సమర్పణ



పెనుగంచిప్రోలు: గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీతిరుపతమ్మవారికి మంగళవారం హైదరాబాద్, కూకట్‌పల్లికి చెందిన ఆర్.కృష్ణ, కవిత దంపతులు 403 గ్రాముల నాలుగు వెండి గిన్నెలను ఆల్బయ ఇన్‌స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్ ద్వారా అందజేశారు. ఆలయ అధికారులు దాతలను అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలతో సత్కరించారు.